**పత్రికాప్రకటన** **కాకినాడ, 24.8.2018**

కార్మిక సంక్షేమానికి నిర్ధేశించిన చట్టాలను జిల్లాలోని అన్ని పారిశ్రామిక సంస్థలలో సమగ్రంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా ఆదేశించారు.

శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ కోర్టు హాలులో పారిశ్రామిక కార్మికుల సంక్షేమంపై కార్మిక సంఘాలు, పరిశ్రమల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఐఎన్‌టియుసి అనుబంధమైన కాకినాడ, పెద్దాపురం డివిజన్ల పారిశ్రామిక, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లాలోని కొన్ని పరిశ్రమలలో కనీస వేతనాలు, సౌకర్యాలు, ప్రావిడెంట్ ఫండ్ కల్పించడం లేదను సమర్పించిన ఫిర్యాదుపై ఇరువర్గాల ప్రతినిధులతో ఈ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉత్పాదన జరుపుతున్న పరిశ్రమలు అన్నిటిలో కార్మిక సంక్షేమ చట్టాలను ఖచ్చితంగా అమలు చేయాలని కోరారు. కార్మిక సంఘం సమర్పించిన ఫిర్యాదులో ఏఏ సంస్థలలో ఈ చట్టాలు అమలు కావటం లేదో స్పష్టంగా పేర్కొన లేదని, పారిశ్రామిక యూనిట్ వారిగా అమలు కాని అంశాల వివరాలు అందజేయాలని సంఘం ప్రతినిధులను కోరారు. అలాగే పరిశ్రలలో కార్మిక సంక్షేమ చట్టాల అమలు పరిశీలనకు డివిజన్ స్థాయిలో కార్మిక, ఉపాధి, ఈఎస్ఐ, ప్రావిడెంట్ ఫండ్, పరిశ్రమల శాఖల అధికారులతో ప్రత్యేక టీములు ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. ఈ టీములు సమర్పించిన నివేదిక ఆధారంగా అవసరమైన చర్యలను గైకొంటామని తెలియజేశారు. కార్మికులు, యాజమాన్యాల మధ్య పరస్పర అవగాహన, అన్యోన్యతలతో కూడిన సుహృద్భావ వాతావరణంతో జిల్లా పారిశ్రామికంగా పురోగమించేందుకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఇరువర్గాలకు విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో అదనపు జాయింట్ కలెక్టర్ బి.విద్యాసాగర్, కార్మిక శాఖ ఉప కమీషనర్ పి.శ్రీనివాస్, ఈఎస్ఐ బాంచి మేనేజర్ బి.మనోజ్‌కుమార్, అసిస్టెంట్ ప్రావిడెంట్ ఫండ్ కమీషనర్ ఎ.అమరేశ్వరరావు, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫాక్యరీస్ వి.సురేష్, పరిశ్రమల శాఖ జియం ఎ.వి.పటేల్, ఉపాధికల్పనాధికారి ఈ.వసంతలక్ష్మి, కాకినాడ, పెద్దాపురం డివిజన్ల పారిశ్రామిక, వ్యవసాయ కార్మిక సంఘం ప్రెసిడెంట్ తాళ్లూరి రాజు, సెక్రటరీ శ్రీనివాస్, జిల్లాలోని పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

(సమాచార శాఖచే జారీ)